# నకిలీ ముఠా గుట్టురట్టు

- మున్సిపల్ సిబ్బంది సహకారంతో బర్త్ సర్టిఫికెట్లు
- ఓల్డ్ డేట్ బాండ్ పేపర్లతో నకిలీ పత్రాలు
- 571 డాక్యుమెంట్లలో 280 నకిలీ సేల్ డీడ్స్
- ఆరుగురు నిందితుల అరెస్ట్
- వెబ్‌సైట్‌లో బాండ్ పేపర్ వివరాలు చూసుకోండి
- రాచకొండ సీపీ సుధీర్‌బాబు



సిటీబ్యూరో, మే 16 (నమస్తే తెలంగాణ): నకిలీ పత్రాలతో బర్త్‌సర్టిఫికెట్లు, పాత తేదీల బాండ్ పేపర్లతో నకిలీ సేల్ డీడ్స్, నకిలీ ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాలు తయారు చేస్తున్న ముఠాను రాచకొండ ఎల్బీనగర్ ఎస్‌ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. హయత్‌నగర్‌కు చెందిన తోట వెంకట భాను ప్రకాశ్, ఆయన భార్య సాగరిక సరూర్‌నగర్‌లోని ఎల్బీనగర్ మున్సిపల్ కార్యాలయం సమీపంలో సాత్విక్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో డీటీపీ ఆపరేటింగ్ పనులు నిర్వహిస్తున్నారు. వీళ్లకు లైసెన్స్‌డ్ స్టాంప్ వెండర్ అయిన హయత్‌నగర్‌కు చెందిన అడ్డగూడూరు చంద్రశేఖర్, ఆయన కొడుకు అనిల్ పరిచయమయ్యారు. గతంలో పలు కేసుల్లో అరెస్ట్ అయిన పాత నేరస్తుడు సిటీ సివిల్ కోర్టులో డాక్యుమెంట్ రైటర్‌గా పనిచేసిన సయ్యద్ ఫిరోజ్ అలీ, నకిలీ బర్త్ సర్టిఫికెట్లు తయారు చేసే అంబర్‌పేట్‌కు చెందిన ఎండీ జలీల్ ఒక ముఠాగా ఏర్పడ్డారు. వీరికి తోడు పరారీలో ఉన్న నల్గొండకు చెందిన పులుసు మల్లేశ్ గౌడ్, కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్‌లో పనిచేసే ప్రవీణ్, నార్సింగి మున్సిపాలిటీ ఉద్యోగి దుద్దు సుధాకర్‌కుమార్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్‌లో పనిచేసే ముదస్సిర్ జత కట్టారు. నకిలీ స్టాంప్ పేపర్లు, పాత తేదీలలో ఉన్న బాండ్ పేపర్లు ఒకరు సమకూరిస్తే, వాటితో పాత డేట్‌లో సేల్ డీడ్‌లు తయారు చేయడం, సేల్ ఆఫ్ అగ్రిమెంట్స్ తదితర పనులకు డాక్యుమెంట్లు తయారు చేస్తున్నారు. ఆయా డాక్యుమెంట్లలో సంతకాలు చేసి, స్టాంప్‌లు వేసేందుకు డాక్టర్లు, స్టాంప్ వెండర్లు, నోటరీలకు సంబంధించిన పలువురి పేర్లతో నకిలీ రబ్బర్ స్టాంప్‌లు తయారు చేయించి వాడుకుంటున్నారు. నకిలీ పత్రాలను తయారు చేస్తూ ఒక్కొక్కరి వద్ద రూ. 5 వేల నుంచి రూ 20 వేల వరకు వసూలు చేస్తుంటారు. విశ్వసనీయ సమాచారంతో ఎల్బీనగర్ ఎస్‌ఓటీ అదనపు డీసీపీ షేక్ హుస్సేన్, ఏసీపీ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఎస్‌ఓటీ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి బృందం తోట భానుప్రకాశ్ ఎంటర్‌ప్రైజెస్‌లో సోదాలు నిర్వహించడంతో 571 డాక్యుమెంట్లు లభించాయి, అందులో 280 నకిలీ సేల్ డీడ్స్ ఉన్నట్లు గుర్తించారు. కామారెడ్డి, నార్సింగి, బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీల నుంచి పలు బర్త్‌సర్టిఫికెట్లు జారీ కాగా వాటికి సమర్పించిన దవాఖానల డాక్యుమెంట్లు ఫేక్ అని నిర్ధారించారు. నకిలీ కులం సర్టిఫికెట్లతో పాటు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కోసం చాలా మంది ఈ ముఠా నుంచి నకిలీ ఆదాయ పత్రాలు పొందినట్లు పోలీసులు గుర్తించారు. ఇలా జల్ల కిశోర్‌కుమార్, చంచల నిఖిల్, సత్య ప్రభు కూడా ఈ ముఠాతో చేతులు కలిపారు. ఈ కేసులో 13 మంది నిందితులను గుర్తించారు. ఎవరైనా డాక్యుమెంట్లు తీసుకునే సమయంలో అవి నిజమైనవా కావా అని తెలుసుకోవడం కోసం www.shcilestamp.com వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఆయా నంబర్లపై తనిఖీ చేసుకోవచ్చని సీపీ సూచించారు. ఈ మేరకు పోలీసులకు సీపీ రివార్డులు అందజేశారు.

## గట్టు మైసమ్మ ఆలయంలో చోరీ



ఘట్‌కేసర్‌లోని మైసమ్మ గుట్ట ఆలయంలో దొంగలు ధ్వంసం చేసిన హుండీలు

ఘట్ కేసర్, మే 16: ఘట్‌కేసర్ పట్టణంలోని గట్టు మైసమ్మ ఆలయంలో దొంగలు చొరబడి 6 హుండీలను ధ్వంసం చేసి నగదును అపహరించారు. ఘట్ కేసర్ ఆలయ ఈవో భాగ్యలక్ష్మి, ఘట్‌కేసర్ పోలీసుల వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ పట్టణంలోని గట్టు మైసమ్మ తల్లి దేవాలయంలో గురువారం రాత్రి పూజలు ముగిసిన అనంతరం పూజారులు తాళం వేసి వెళ్లిపోయారు. శుక్రవారం ఉదయం ఆలయాన్ని శుభ్రం చేసేందుకు వచ్చిన వ్యక్తి ఆలయం, స్టోర్ రూం తాళాలు పగులగొట్టి ఉండటం గమనించి ఈవో భాగ్యలక్ష్మి, పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే వారు ఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు. ఆరు హుండీలను ధ్వంసం చేయడంతో పాటు రెండు నెలలుగా లెక్కించని హుండీలలో 40 వేల నగదును తస్కరించారని గుర్తించారు.


### ప్రకటన
పిఎస్ఆర్ ఎలికాన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు పర్సనల్ గ్యారంటార్ శ్రీమతి పోకూరి సాజన్యకు గమనిక నిమిత్తం

| | | |
|---|---|---|
| 1 | పర్సనల్ గ్యారంటార్ పేరు | శ్రీమతి పోకూరి సాజన్య |
| 2 | భర్త పేరు | అందుబాటులో లేదు |
| 3 | పర్సనల్ గ్యారంటార్ చిరునామా | ఇం.నెం.8-3-228, ఫ్లాట్ నెం.502, ధ్రువ-02, శ్రీనివాస గ్రామం, యూసుఫ్‌గూడ, హైదరాబాద్-500045 |
| 4 | ప్రచురణ ద్వారా నోటీస్ జారీచేయాలని ఆదేశిస్తూ గౌరవనీయ న్యాయనిర్ణయాధికారి ఉత్తర్వుల తేది | CP (IB) No.319/95/HDB/2022 IA (IBC) 2404/ 2024లో ఉత్తర్వు తేది: 02.05.2025 |
| 5 | దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా | చీఫ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, SAM బ్రాంచి, సుల్తాన్ బజార్, హైదరాబాద్-500001.brmgr1508@mahabank.co.in |

గమనిక: పైన తెలిపిన పర్సనల్ గ్యారంటార్‌కు ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 లోని సెక్షన్ 123 క్రింద తన రిజిస్టర్డ్ చిరునామాకు పంపిన నోటీసులు బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవని తెలియజేయడమైనది. గౌరవనీయ NCLT హైదరాబాద్ 02.05.2025 తేదీనాటి తమ ఉత్తర్వుల ప్రకారం ప్రతివాది (పర్సనల్ గ్యారంటార్) నివసిస్తున్న ప్రాంతంలో సర్క్యులేషన్ గల మాతృభాష మరియు ఇంగ్లీష్‌లో పత్రికా ప్రచురణ ద్వారా నోటీస్ జారీ చేయవల్సిందిగా పిటిషనర్‌ను ఆదేశించినది. సదరు విషయం 09.06.2025కు వాయిదా వేయబడినది. ఇందునిమిత్తమే ఈ ప్రకటన జారీ చేయబడినది.

తేది: 17.05.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, SAM బ్రాంచి, హైదరాబాద్

### ప్రకటన
పిఎస్ఆర్ ఎలికాన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు పర్సనల్ గ్యారంటార్ శ్రీ పోకూరి శ్రీనివాస రావుకు గమనిక నిమిత్తం

| | | |
|---|---|---|
| 1 | పర్సనల్ గ్యారంటార్ పేరు | శ్రీ పోకూరి శ్రీనివాస రావు |
| 2 | భర్త పేరు | అందుబాటులో లేదు |
| 3 | పర్సనల్ గ్యారంటార్ చిరునామా | ఇం.నెం.8-3-228, ఫ్లాట్ నెం.502, ధ్రువ-02, శ్రీనివాస గ్రామం, యూసుఫ్‌గూడ, హైదరాబాద్-500045 |
| 4 | ప్రచురణ ద్వారా నోటీస్ జారీచేయాలని ఆదేశిస్తూ గౌరవనీయ న్యాయనిర్ణయాధికారి ఉత్తర్వుల తేది | CP (IB) No.317/95/HDB/2022 IA (IBC)/2468/ 2024లో ఉత్తర్వు తేది: 02.05.2025 |
| 5 | దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా | చీఫ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, SAM బ్రాంచి, సుల్తాన్ బజార్, హైదరాబాద్-500001.brmgr1508@mahabank.co.in |

గమనిక: పైన తెలిపిన పర్సనల్ గ్యారంటార్‌కు ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 లోని సెక్షన్ 123 క్రింద తన రిజిస్టర్డ్ చిరునామాకు పంపిన నోటీసులు బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవని తెలియజేయడమైనది. గౌరవనీయ NCLT హైదరాబాద్ 02.05.2025 తేదీనాటి తమ ఉత్తర్వుల ప్రకారం ప్రతివాది (పర్సనల్ గ్యారంటార్) నివసిస్తున్న ప్రాంతంలో సర్క్యులేషన్ గల మాతృభాష మరియు ఇంగ్లీష్‌లో పత్రికా ప్రచురణ ద్వారా నోటీస్ జారీ చేయవల్సిందిగా పిటిషనర్‌ను ఆదేశించినది. సదరు విషయం 09.06.2025కు వాయిదా వేయబడినది. ఇందునిమిత్తమే ఈ ప్రకటన జారీ చేయబడినది.

తేది: 17.05.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, SAM బ్రాంచి, హైదరాబాద్


## గ్రేటర్‌కు వర్ష సూచన

సిటీబ్యూరో, మే16 (నమస్తే తెలంగాణ): ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాగల రెండు రోజులు గ్రేటర్‌లోని పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశమున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. కాగా శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 35.4డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 23.3డిగ్రీలు, గాలిలో తేమ 46శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

## చెవులు, ముక్కు కోసి ఆపై హత్య ..



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

మేడ్చల్, మే 16: వైన్స్‌లో పని చేసే ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. అతి కిరాతకంగా చెవులు, గొంతు, ముక్కు కోసి, కాల్చి వేశారు. ఈ దారుణ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధి అత్వెల్లిలో జరిగింది. స్థానికుల కథనం మేరకు వికారాబాద్‌కు చెందిన లక్ష్మి (50) అత్వెల్లిలో నివాసముంటూ స్థానికంగా ఉన్న ఓ వైన్స్‌లో పని చేస్తున్నది. శుక్రవారం తెల్లవారు జామున తాను ఉండే రేకుల రూంలో నుంచి పొగలు రావడం ప్రారంభించాయి. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి డీసీపీ కోటిరెడ్డి, మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి, సీఐ సత్యనారాయణ చేరుకుని సగం కాలిన మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. గొంతు, చెవులు, ముక్కు కోసి చంపి, ఆ తర్వాత ఒంటిపై బట్టలు వేసి కాల్చివేసినట్టు తెలుస్తోంది. క్లూస్ టీం సాయంతో పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు. అనంతరం డీసీపీ కోటిరెడ్డి మాట్లాడుతూ ఈ హత్య కేసును ఛేదించేందుకు ఐదు బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. మూడు నెలలుగా ఒంటరిగా ఉంటున్న ఈ మహిళ దగ్గర ఉన్న నగదు, నగల కోసమే ఈ హత్య జరిగిందని.. గతంలో మహిళతో సహజీవనం చేసిన వ్యక్తే ఈ దారుణానికి ఒడిగట్టి ఉండవచ్చన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. త్వరలో నిందితులను పట్టుకొని, శిక్ష పడేలా చేస్తామన్నారు. కాగా ఈ ఘటనలో అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.

## మందుబాబులూ బహు పరాక్

(మొదటిపేజీ తరువాయి)

రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోని చాలా బార్లలో జరుగుతున్నట్లు మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. బార్లలో మద్యం తాగుతున్నప్పుడు లిక్కర్ నాణ్యతపై ఏదైనా అనుమానం కలిగి ప్రశ్నిస్తే నిర్వాహకులు దౌర్జన్యాలకు దిగడం, దాడులకు పాల్పడటం వంటి చర్యలకు దిగుతున్నారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. మరోపక్క గ్రేటర్, శివారు ప్రాంతాల్లో ఉన్న కొన్ని బార్లలో మొదటి ఒకటి రెండు పెగ్గులు సరిగ్గానే పోసినా, ఆ తరువాత పెగ్గులన్నీ కల్తీనే అనే వాదనలు వినిపిస్తున్నాయి. అయితే మద్యం మాఫియాలు ధనార్జన కోసం విక్రయించే కల్తీ మద్యం వల్ల మద్యం ప్రియుల ఆరోగ్యానికి ముప్పు తప్పదంటున్నారు వైద్యనిపుణులు. కల్తీ మద్యం వల్ల కొన్ని సార్లు ప్రాణాలు కూడా పోయే ప్రమాదం లేకపోలేదని హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉండగా బార్ లైసెన్స్‌ను రెన్యువల్ చేయించకపోవడమే కాకుండా కల్తీ మద్యం దందా నిర్వహిస్తున్న ట్రూప్స్ బార్ అండ్ రెస్టారెంట్ ఓ యూత్ కాంగ్రెస్ నాయకుడిదిగా ప్రచారం జరుగుతోంది.

### ట్రూప్స్ బార్ ఘటనతో....

లింగంపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ ప్రాంతంలో ఉన్న 'ట్రూప్స్ బార్'కు సంబంధించిన లైసెన్స్‌ను నిర్వాహకులు రెన్యువల్ చేయించుకోలేదు. అంతేకాకుండా మద్యం డిపోల నుంచి మద్యాన్ని కూడా తీసుకోకుండానే బార్‌ను మాత్రం నిర్వహిస్తున్నారు. మద్యం తీసుకోకుండా బార్‌ను ఎలా నిర్వహిస్తున్నారనే అనుమానంతో రంగారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ జీవన్ కిరణ్ తన బృందంతో కలిసి గురువారం రాత్రి ట్రూప్స్ బార్‌పై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భాగంగా ఖరీదైన మద్యం బాటిళ్లలో చౌక ధర కలిగిన మద్యాన్ని కలుపుతున్న కూకట్‌పల్లికి చెందిన సత్యనారాయణ, పునిత్ పట్నాయక్‌లను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితులు రూ. 2690 ఖరీదైన 'జెమ్‌సన్' మద్యం సీసాలో వెయ్యి రూపాయల ఖరీదైన 'ఓక్స్ మిత్' మద్యాన్ని గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యాన్ని వైన్‌షాపుల నుంచి కొనుగోలు చేస్తున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల విచారణలో వెల్లడైంది. ఖరీదైన మద్యం బాటిళ్ల సీల్‌ను అనుమానం రాకుండా తీసి, అందులో నుంచి సగం మద్యాన్ని మరో సీసాలోకి నింపి, ఆ సగం సీసాలో నీరు, చౌక ధర గల మద్యాన్ని నింపుతున్నట్లు విచారణలో నిందితులు వెల్లడించినట్లు అధికారులు తెలిపారు.

### రూ.1.48 లక్షల విలువైన మద్యం సీజ్..

ఈ దాడుల్లో రూ.1.48లక్షల విలువ గల 75 కల్తీ మద్యం బాటిళ్లు, 55 ఖాళీ మద్యం సీసాలను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బార్ లైసెన్స్ యజమాని ఉదయ్‌కుమార్‌రెడ్డి, కల్తీ మద్యం తయారు చేసిన మేనేజర్ సత్యనారాయణ రెడ్డి, బార్ ఉద్యోగి పునిత్ పట్నాయక్ లపై కేసు నమోదు చేసి, షోకాజ్ నోటీసు జారీ చేశారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్ అధికారులకు అప్పగించారు. కాగా కల్తీ మద్యం కేసును ఛేదించిన రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ జీవన్ కిరణ్, సీఐ సుభాశ్ చందర్ రావు, ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, అఖిల్ , కానిస్టేబుళ్లు సుధాకర్ , కిషన్ , శ్రీనివాస్ , సుదీప్ రెడ్డి, పెంటారెడ్డి, దుర్గ శ్యామ్ ప్రసాద్‌లను ఆబ్కారీ ఈడీ వి.బి.కమలాసన్ రెడ్డి, డిప్యూటి కమిషనర్ దశరథ్ , అసిస్టెంట్ కమిషనర్ కిషన్ అభినందించారు.

## లంగర్ హౌస్ ఫ్లై ఓవర్ పై కారు బోల్తా



లంగర్ హౌస్ ఫ్లైఓవర్‌పై బోల్తా పడిన కారు

మెహదీపట్నం, మే 16: అతివేగంగా రావడంతో పాటు స్టీరింగ్ లాక్ కావడంతో లంగర్‌హౌస్ ఫ్లై ఓవర్‌పై ఓ కారు బోల్తా పడింది. ఈ ఘటన శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. గోల్కొండ చెందిన వ్యక్తి బాపు ఘాట్ వైపు వస్తుండగా స్టీరింగ్ లాక్ అయి డివైడర్‌ను ఢీ కొట్టిన కారు బోల్తా పడింది.స్థానికుల నుంచి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని రోడ్డుపై పడిపోయిన కారును పక్కకు తొలగించారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణం చేస్తున్న వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి.

## పెండ్లి చేసుకుంటానని నమ్మించి..

కాచిగూడ, మే 16: పెండ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి సహజీవనం చేసి ఆపై మొహం చాటేసిన యువకుడిని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ తల్లోజు జోత్స్న, ఎస్సై పి.రవికుమార్ వివరాల ప్రకారం.. రాంకోటికి చెందిన షేక్ పాషా కుమారుడు షేక్ ఇర్షాద్(21)డిగ్రీ పూర్తి చేసి, జులాయిగా తిరుగుతున్నాడు. కొన్నేళ్ల క్రితం నింబోలిఅడ్డ ప్రాంతానికి చెందిన 20 ఏళ్ల యువతితో పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి ఇద్దరు కలిసి తిరిగారు. ఇర్షాద్ ఆ అమ్మాయిని పెండ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి బుట్టలో వేసుకున్నాడు. కొన్ని నెలలు గడిచినప్పటికీ పెళ్లి మాట ఎత్తడం లేదు. అనుమానం వచ్చి ఆ యువతి పెళ్లి చేసుకోవాలని అతన్ని నిలదీసింది. పొంతన లేని సమాధానాలు చెబుతూ రోజులు దాటేస్తుండగా కాచిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. శుక్రవారం ఇర్షాద్‌ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

## పరిచయం.. ప్రేమ.. ఆపై వేధింపులు

### ఇన్‌స్టాలో మైనర్‌ను వేధిస్తున్న యువకుడు

ఘట్ కేసర్, మే 16: ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ మైనర్‌తో స్నేహం పెంచుకొని ఆపై ప్రేమ పేరుతో వేధిస్తున్న యువకుడిపై ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితురాలు, పోలీసుల వివరాల ప్రకారం.. అవుషాపూర్‌నకు చెందిన గుర్రం అవినాశ్‌రెడ్డి ఇన్‌స్టాలో మైనర్‌తో పరిచయం పెంచుకున్నాడు. అది ప్రేమగా మారగా.. అదే చనువుతో ఫొటోలు దిగారు. ఈ ఫొటోలను అడ్డం పెట్టుకొని వేధింపులకు దిగాడు. ''నీతో పాటు నీ చెల్లెలను కూడా నా దగ్గరకు రావాలి.. లేదంటే మీ ఇంట్లోని నగలు, నగదు తీసుకురా.'' అని బెదిరించసాగాడు. వీటిని తట్టుకోలేని మైనర్ ఇంట్లోని ఆరు తులాల బంగారు ఆభరణాలు అవినాశ్‌కు ఇచ్చింది. ఈ విషయం ఇంట్లో తెలిసి పోలీసులకు ఫిర్యాదు చేయగా తీసుకున్న నగలను ఇచ్చేశాడు. అయితే తిరిగి చెల్లెలు ప్రస్తావన తేవడంతో ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు మైనర్ స్నేహితులకు చెప్పడంతో వారు కుటుంబ సభ్యులకు తెలియజేయగా.. వెంటనే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## పసివాడి ప్రాణం తీసిన... ఓపెన్ జిమ్ రాడ్



నిఖిల్ ఫైల్ ఫొటో

బడంగ్ పేట్, మే 16: ఓ పార్కులో ఓపెన్ జిమ్ లో ఎయిర్ స్ప్రింగ్ ఇనుపకడ్డీ విరిగి పడడంతో ఓ బాలుడు మృతి చెందిన దుర్ఘటన మీర్‌పేటలో జరిగింది. మీర్‌పేట సీఐ నాగరాజు కథనం ప్రకారం గురువారం సాయంత్రం జిల్లెల గూడ దాసరి నారాయణ కాలనీకి చెందిన న్యారీతి ప్రసాద్ కుమారుడు న్యారీతి నిఖిల్(05) మీర్‌పేట్ లోని మంత్రాల చెరువు కట్టపై ఉన్న పార్కులో రోజు మాదిరిగానే ఆడుకుంటున్నాడు. ఎయిర్ స్వింగ్ ఆడుకుంటుండగా ప్రమాదశాత్తు ఇనుప కడ్డీ బాలుడి మీద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. సమీపంలోని దవాఖానలకు తీసుకెళ్లగా నిఖిల్ అప్పటికే మృతి చెందాడని వైద్యులు ధ్రువీకరించారు. మీర్‌పేట్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఓపెన్ జిమ్‌ల నిర్వహణను మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే పసిబాలుడు మృతి చెందాడని పరిసరకాలనీల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓపెన్ జిమ్‌లను నెలకోసారి కూడా అధికారులు పర్యవేక్షించిన సందర్భాలు లేవని స్థానికులు పేర్కొంటున్నారు.

## గంజా విక్రయిస్తున్న ముగ్గురు అరెస్ట్

సిటీబ్యూరో, మే 16 (నమస్తే తెలంగాణ): గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని వేర్వేరు కేసుల్లో ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. ఉప్పల్‌కు చెందిన రాజ్‌పాక సతీశ్ ఎలక్ట్రీషియన్. వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో గంజాయి అమ్మడం ప్రారంభించాడు. కాగా శుక్రవారం ఉప్పల్‌లోని అదర్శనగర్ పెట్రోల్ బంక్ సమీపంలో గంజాయి అమ్ముతుండగా సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి 1.800 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అతడిపై గతంలో రెండు కేసులు నమోదయ్యాయి.మరో ఘటనలో వనస్థలిపురంలో గంజాయి అమ్ముతున్న ముత్యాల తిరుమలేశ్‌ను రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి 1.335 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మరో కేసులో ఇబ్రహీంపట్నం, బొంగులూరులో గంజాయి అమ్ముతున్న చింతపల్లి వెంకటేశ్‌ను అరెస్టు చేసి, అతడి వద్ద నుంచి 320 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

## గస్తీ లోపమా? నిఘా వైఫల్యమా?

- అందరూ చూస్తుండగానే నాంపల్లిలో నడిరోడ్డుపై హత్య
- కూతవేటు దూరంలోనే ఠాణా
- చంపి నింపాదిగా వెళ్లిపోయిన నిందితులు
- శాంతిభద్రతలు కాపాడేది ఇలాగేనా
- అంటూ జనం నిలదీత

సిటీబ్యూరో, మే 16 (నమస్తే తెలంగాణ)/చార్మినార్: పట్టపగలు నగరం నడిబొడ్డున రద్దీగా ఉండే నాంపల్లి ప్రాంతంలో దారుణ హత్య..

అందరూ చూస్తుండగానే కత్తులతో పొడిచి,గొంతుకోసి పరారైన దుండగులు..

పబ్లిక్ చూస్తుండగానే నాంపల్లి కోర్టుకు సమీపంలో హతుడిపై దాడి చేసిన ముగ్గురు వ్యక్తులు..

రోడ్డుపైనే పట్టపగలు హత్య జరిగినా పోలీసుల్లో చలనం లేదు. నిందితులు పారిపోతున్నా పట్టుకునే నాథుడే లేడు. దర్జాగా ముగ్గురు నిందితులు ఒకే వాహనంపై వెళ్తున్న సిసి ఫుటేజ్ చూసి వారిని పట్టుకోవడానికి పోలీస్ బృందాలు ఏర్పాటు చేశారు. ఒకవైపు కోర్టు .. మరోవైపు పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరం.. అయినా నిందితుల్లో భయం లేదు. అదే సమయంలో పోలీసులకు పట్టింపు లేదు.నాంపల్లి రోడ్డు మాదే. కానీ రోడ్డుపై చంపినవాళ్లు, చనిపోయిన వ్యక్తి మా పరిధిలోకి రారు. అసలు మేమక్కడ నిఘా ఎందుకు పెడతాం? మాదగ్గర ఎవరైనా అనుమానితులు ఉంటే వారిపై దృష్టిపెడతాం కానీ ఇలా వచ్చిపోయే ప్రతీ ఒక్కరిపైనా నిఘా ఎలా పెడతాం? అని పోలీసు ఉన్నతాధికారి వాదించారు. నాంపల్లిలో గురువారం ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖాన సమీపంలో పట్టపగలే నడిరోడ్డుపై జరిగిన హత్య అటు స్థానికులతో పాటు ఇటు పోలీసుల్లోనూ కలవరం లేపింది. కూతవేటు దూరంలోనే పోలీస్‌స్టేషన్ ఉన్నా ఆ భయమేమీ లేకుండానే నిందితులు దర్జాగా వచ్చి అంతమంది జనం మధ్యే కత్తులతో పొడిచి వెళ్లిపోవడాన్ని నగర జనాన్ని ముక్కునే వేలేసుకునేలా చేసింది. అటు పగలు గస్తీ పూర్తిగా లోపించడంతో పాటు ఇటు హత్యోదంతానికి నిఘా లోపం కూడా కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయాన్ ఖురేషి అనే వ్యక్తి జువైనల్ కోర్టుకి వాయిదా ఉండడంతో నాంపల్లికి వెళ్లి వస్తుండగా అతనిని అనుసరించిన ముగ్గురు వ్యక్తులు ఒక్కసారిగా అతనిపై బ్యాట్లు, కత్తులతో దాడి చేశారు. ఆ తర్వాత గొంతుకోసి దారుణంగా హత్య చేశారు.

### మేమెలా నిఘా పెడతాం

అయితే ఈ కేసులో ఘటనాస్థలమైన నాంపల్లి రోడ్డు మాత్రమే తమ పరిధిలోకి వస్తుందని, ఇతర జోన్‌కు చెందిన నిందితులపై నిఘా పెట్టడం తమ బాధ్యత కాదని పోలీసు ఉన్నతాధికారులు వాదిస్తున్నారు.

నిందితులు ఏ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వస్తారో వారిపై నిఘా పెట్టాల్సిన బాధ్యత వారిపైనే ఉంటుందని చెబుతున్నారు. కాగా ఈ హత్యకు సంబంధించి కొంత పురోగతి సాధించామని నాంపల్లి పోలీసులు వెల్లడించారు. కాగా నడిరోడ్డుపై హత్య జరిగితే వందలాదిమంది జనం చూస్తున్నప్పటికీ నిందితులు మర్డర్ చేసి ముగ్గురు ఒకే వాహనంపై అంతరద్దీలో దర్జాగా పారిపోయారంటే అది పోలీసుల వైఫ్యలమేనని ప్రత్యక్ష సాక్షులు విమర్శిస్తున్నారు.

### పోలీసుల అదుపులో నిందితులు..!

మృతుడు అయాన్ బాలుడి(మైనర్)గా ఉన్న సమయంలోనే గతంలోనే ఒక హత్యలో నిందితుడిగా ఉన్నాడు. ఈ కేసులోనే నిలోఫర్ కేఫ్ సమీపంలోని జువైనల్ కోర్టుకు తరచూ హాజరవుతూ ఉంటాడు. గురువారం కూడా నీలోఫర్‌లో చాయ్ తాగుదామని బండి ఆపుతుండగానే అతడిని అనుసరిస్తూ వచ్చిన ముగ్గురు వ్యక్తులు దారుణంగా దాడి చేసి హత్య చేశారు. ఈ హత్య కేసులో సీసీ కెమరాలను పోలీసులు నిశితంగా పరిశీలిస్తున్నారు. పాత కక్షల నేపథ్యంలోనే ఈ హత్య జరిగిందని అయాన్ కుటుంబసభ్యులు ఆరోపించారు. 2020లో కంచన్‌బాగ్‌లో జరిగిన ఓ హత్యకేసులో అయాన్‌తో పాటు అతని తండ్రి నిందితులుగా ఉన్నారు. ఈ హత్యకు ప్రతీకారంగానే అయాన్ ఖురేషిని హత్య చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. కాగా, నిందితులు ఇప్పటికే పోలీసుల అదుపులో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.


### నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**BUSINESS OFFER**
★Wanted Investor for Gents Hair Cutting Saloon Business at Hyderabad. Good Returns. Contact: 7075526841, 7075519740. NT-342951

**INSURANCE**
★స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747. NT-330862

**GOLD FINANCE**
★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325317

**OLD AGE HOME**
★వృద్ధులు, NRI's లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్నవారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ X రోడ్. మీన్స్ హోమ్స్, భో, వ. 7981467036, 9391039990, 6281125552. NT-336499

**PLOT FOR SALE**
★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీ నగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-336360

★రియల్ ఎస్టేట్ చరిత్రలో మొదటిసారి నెలకు 2% పేమెంట్ చెల్లించడం ద్వారా DTCP & RERA approved విల్లా ప్లాట్లను సొంతం చేసుకోండి... 6304274859. NT-325315

★100 Sq.yards 1,95,000 Near Siddipet 97K Registration. 120 Sq.yards 6 Lakhs Near Airport Shadnagar, 2BHK 47 Lakhs, 1 Acre 1 CR 50 Lakhs. 8978181683. NT-330891

★Vijayawada Highway Facing Venture just 22 Km form LB Nagar & Rachakonda Fort City Venture just 35 Km from LB Nagar @ Rs. 8,955/- per Sq.Yd. Call for Details: 9553147826. NT-336365

★3 వేల నుండి 16 వేల వరకు గజం, HMDA & RERA అప్రూవ్డ్ & GP Plots (LRS) కలవు వరంగల్ హైవే, విజయవాడ సాగర్ హైవేలలో ఓపెన్ ప్లాట్లు 70% లోన్ & EMI తో కలవు. ఫోన్: 8109994456 NT-325330

**PLOT FOR SALE**
★West facing 270 Sq yards Plot for Sale in Phase 15, KPHB colony (near Kukatpally new Court Building.) Ph: 9908640489. NT-342952

★Aurobindo Colony, Miyapur, 780 Sq. Yds, N/W 2 Sides 40'&30' Feet Road. Corner Plot. Full LRS Paid. Bore well, Electricity, Compound wall 9866133363. NT-342953

**HMDA PLOTS**
★Foxconn Estates @ ఎలిమినేడు కొంగర కలాన్ దగ్గర Rs. 13,500/- Sq.Yd., ORR Exit No.10 బండరావిరాల, Rs. 22,000/- Sq.Yd., ఆ॥డి॥ స్పాట్ రిజి॥. ఫోన్: 8464919899 NT-343034

**LAND FOR SALE**
★4.5, 3.5, 1 మరియు 0.5 ఎకరాల వ్యవసాయ భూమి (బోర్‌వెల్ కలదు). షాబాద్ (మం), రంగారెడ్డి (డిస్ట్రిక్ట్) నందు అమ్మకానికి కలదు (క్లియర్ టైటిల్). Ph: 9014202792. NT-336494

★LAND FOR SALE: Acres 8-00 Gts. Near Ramky & Signature Villas Near Tukkuguda, one Kilometre from Saraswathiguda & Facing to Saraswathiguda to Lemur Village Road. Land is Near by proposed 300 Ft. wide Green Field Road to upcoming 4th City. Ph: 9618537642. NT-343215

**HOUSE FOR SALE**
★రూ. 47,00,000/-లకే ఇండిపెండెంట్ హౌస్ HMDA, RERA, విజయవాడ హైవే & సాగర్ హైవే, ఇబ్రహీంపట్నం ఫ్యూచర్ సిటీ, బ్యాంక్ లోన్. Ph: 6303493745. NT-325253

**WANTED**
jobs Apply Now!
★HMDA & DTCP & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS/AGMS/DGMS/GMS కావలెను. 7981217883. NT-325306

★Urgent Requirement for Telecallers (F) - 20 No's for Degree College, Location: Dilsukhnagar, Hyd., Sal: 10,000 - 15,000, Qual: Any Degree. Ph: 7416531219, 9908498143. NT-325254

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-336370-All

**WANTED**
★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు డబ్బులు సంపాదించుటకు మేల్ & ఫిమేల్, హౌస్ వైఫ్స్, Rtd, LIC ఏజెంట్స్, టెలికాలర్స్ కావలెను. ఫోన్: 9393273930 NT-325256

**LOST**
★I, DHEERAJ NANDAMURI S/o. NANDAMURI SREENIVAS, P.No:29, Lecturers colony, Bagh Hayathnagar, Hayathnagar, K.V. Ranagareddy - 501505, Have Lost My Original Sale Deed Document No: 4007/1983, SRO at HAYATHNAGAR. While Traveling From Lecturers Colony To Hayathnagar Bus Stop. If Anyone Found Please Contact: 9966433998 NT-343032

**CHANGE OF NAME**
★I, Vontikommu Ravindar Reddy S/o Vantikommu Satyanarayana Reddy H.No.: 1-98, Abbaipalem, Maripeda Mandal, Mahabubabad Dist., Telangana 506315, changed my new name to Vantikommu Ravindar Reddy S/o Vantikommu Sathyanarayana Reddy as per Aadhar Card and PAN Card for all purposes. NT-343033

★I, Mathaisam Alliatu S/o. Mathai Kutty R/o H.No: 23-8/2 Millennium Township, Shadnagar, Mahabubnagar, Telangana have changed my name to Mathai Samkutty for all purposes. NT-14185

★I, Alliatu Sinusam S/o. Mathai Samkutty R/o H.No: 23-8/2 Millleneium Township, Shadnagar, Mahabubnagar, Telangana have changed my name to Alliyatu Sinu Sam for all purposes. NT-14186

★I, Korandla Rajeshwari W/o. Late Korandla Srinivas Reddy R/o. 10-233, Road No-1, New Hanumannagar, Nagaram, Medchal Malkajgiri, TS-83. I hereby Changed my Name From Korandla Rajeshwari (Old Name) to New Name as "KORANDLA RAJAMMA" for all Future Purposes NT-342954

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205